# గురువారం నుండి శ్రీ శేషదాసుల ఆరాధనోత్సవాలు



గద్వాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో వెలిసిన శ్రీ శేషదాసుల 141 వ ఆరాధన ఉత్సవాలు గురువారం నుండి శనివారం వరకు జరుగుతాయని శ్రీ శేషదాసుల సేవా ట్రస్ట్ అధ్యక్షులు ధీరేంద్ర దాస్, రాఘవేంద్ర దాస్, శశాంక విష్ణు దాస్ లు ఒక ప్రకటనలో తెలిపారు. 23 గురువారం ఉదయం పంచామృతాభిషేకం, శ్రీ ధన్వంతరి హోమం, భజన మండలివారిచే కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. అలాగే సంగీత దాసవాణి కార్యక్రమంలో శృతి కేరూరు వారిచే సంగీత కచేరి జరుగుతుందని, 24న పవమాన హోమం, రథోత్సవం కార్యక్రమంతో పాటు వెంకోబారావు, గంగాకేడ్ నారాయణరావు, వరదేంద్ర వారిచే హరినామ సంకీర్తనలు, 25న శ్రీ సత్యనారాయణ వ్రతం జరుగుతుందని ప్రముఖ గాయకుడు రాయచూరు శేషగిరి దాస్ వారిచే దాసుల వారి సంకీర్తనలు ఉంటాయని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమానికి టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి పగిడాల ఆనంద తీర్థ చారి హాజరవుతారని తెలిపారు. ఇట్టి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కటాక్షానికి పాత్రులు కావాలని వారు కోరారు.

# భారీ వర్షం వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు



అలంపూర్ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజక వర్గం అయిజ మండలంలో నిన్న రాత్రి కురిసిన వాన రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. బుధవారం నాడు మండలంలోని నౌరోజీ క్యాంపు, చిన్నతండ్రపాడు, ఉప్పల గ్రామాల్లో అధికారులు దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుమారు 500 ఎకరాల్లో వరి పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. వరి గింజ రాలిపోయి, కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో పంట చేతికందకుండా పోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు తక్షణ సాయం అందజేయాలని కోరుతూ ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పించినట్లు అధికారులు తెలిపారు. వర్షంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి అండగా నిలవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# అయిజ నూతన ఎస్సైగా మల్లేష్ బాధ్యతలు స్వీకరణ



అలంపూర్ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని నూతన ఎస్సై మల్లేష్ తెలిపారు. జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండల నూతన ఎస్సై గా మల్లేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గద్వాల జిల్లా వీఆర్ లో పనిచేస్తూ అయిజకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న ఎస్సై శ్రీనివాస రావు గద్వాల్ సీసీఎస్ కు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న ఎస్సై శ్రీనివాస రావు ను పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన మల్లేష్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కు పోలీసు సిబ్బంది ఘనంగా సత్కరించారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం దూలూరు గ్రామంలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు.

అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామివారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ కథలపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ మొత్తంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

- ఒక్కరోజులోనే కోటి రూపాయలకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ
- ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జీఎస్ గార్డెన్ లో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు విచ్చేసి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు కోరుట్ల నియోజకవర్గంలో ఇంత భారీ మొత్తంలో ఒక్కరోజులోనే కోటి రూపాయలకు పైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే బుధవారం పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకు నిదర్శనం అన్నారు ఒక్క రోజులోనే ఒక కోటి 5 లక్షల 46 వేల రూపాయల విలువగల 315 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహానిధి ద్వారా లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నిస్సహులకు సహాయం అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు స్వాతంత్ర్య వచ్చిన తర్వాత పేదల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు ప్రస్తుత రాష్ట ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు మాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు స్వాతంత్రం వచ్చిన తర్వాత 60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ 75 వేల కోట్లు అప్పు చేస్తే పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాడు మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనన్నారు వారు చేసిన అప్పులకు నెలకు 6 వేల కోట్ల రూపాయలు అప్పు కడుతున్నామన్నారు ఓ పక్క ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ హయాంలో శ్రీరాంసాగర్ నాగార్జునసాగర్ పోచంపాడు ఎల్లంపల్లి వంటి అనేక ప్రాజెక్టులను నిర్మిస్తే గడిచిన 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది అది కూడా నాణ్యత లోపంతో నేడు కుంగిపోయి కూలిపోయే పరిస్థితిలో ఉందన్నారు బిఆర్ఎస్ నేతలు కేవలం డబ్బులు సంపాదించడం ఆస్తులు సంపాదించుకోవడం కోసమే పాలన చేశారే తప్ప ప్రజల అభివృద్ధి సంక్షేమం పట్ల ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు పై క్లిక్ షిప్ వచ్చిందని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని అందులో ఏమాత్రం నిజం లేదన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 5 గ్యారంటీలను అమలు చేశామని మరో గ్యారంటీని కూడా త్వరలోనే అమలు చేస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో నియోజకవర్గం ఓ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందన్నారు తెలంగాణ మిగతా రాష్ట్రాలకు రోల్ మోడల్ అన్నారు ఇచ్చిన మాట తప్పని కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ లలో 5 గ్యారంటీ లను ఇప్పటికే అమలు చేసిందని మరొ గ్యారంటీ కూడా త్వరలో అమలు చేస్తామన్నారు అలాగే 200 కోట్ల రూపాయలతో ప్రతి నియోజకవర్గాని ఒక రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని తెలిపారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఒకే రోజు ఇంత పెద్ద మొత్తంలో ఒక కోటి 5లక్షల 46 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడంతో పేద మధ్యతరగతి వారికి చేదోడు వాదోడుగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిలుస్తోందని అన్నారు ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 1600 మందికి 6 కోట్ల 50 లక్షలు పైచిలుకు పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స కోసం ఖర్చు అయిన డబ్బులను అందజేయడమే ముఖ్యమంత్రి సహాయనిధి ముఖ్య ఉద్దేశం అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంత పెద్ద మొత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు తో కలిసి





రాజకీయ అరంగేట్రం చేసిన ప్రతి ఒక్కరూ కూడా ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అందజేస్తుందని గత అసెంబ్లీ ఎన్నికల ఇచ్చిన హామీలని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బాండ్ పేపర్ రాసి ఇచ్చి 10 సంవత్సరాలు పదవిని అనుభవించారే తప్ప బ్రిడ్జి నిర్మాణం చేయకుండా కాలయాపన చేశారని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇట్టి విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క వెంటనే బ్రిడ్జి నిర్మాణం కోసం విధులు మంజూరు చేయడం జరిగిందని టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలోనబ్రిడ్జి నిర్మాణం చేపడతామన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల ఎల్లవేళలా అండగా ఉంటూ అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ ఉల్ ఆహాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు పలువురు కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గెలాక్సీ లాడ్జి ప్రారంభించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
- మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డులో గల ముత్యాల వాడ ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా యూత్ కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్ పాషా నూతనంగా ఏర్పాటు చేసిన గాలెక్స్ లాడ్జిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అనంతరం లాడ్జి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతోపాటు పలువురు కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ ఉల్ అహద్ వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున ఖర్గే దిష్టి బొమ్మ దహనం

- మల్లికార్జున ఖర్గే వెంటనే క్షమాపణ చెప్పాలి
- కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఖర్గే ప్రధాని మోదీని ఉద్దేశించి రాజకీయ ఉగ్రవాది (పొలిటికల్ టెర్రరిస్ట్) అని వ్యాఖ్యానించారని ప్రధానిని ఉగ్రవాది తో పోల్చడం పై కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు అనంతరం మల్లికార్జున ఖర్గే డౌన్... డౌన్... కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు అనంతరం భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని దీనికి ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్ ఉపాధ్యక్షులు జిల్లా సత్యం భారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షులు ఆరే శివ తెడ్డు మహేశ్ కాసోజీ ప్రతాప్ కల్లెడ ప్రసాద్ లకావత్ రాజేందర్ నవీన్ రాజం రాంనాయక్ రాజేందర్ రాజేష్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి ఏప్రిల్ 22 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం వేంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి గుడి రాజగోపురం ద్వారాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన అనంతరం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల డిపోలో ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

- నిలిచి పోయిన ఆర్టిసి బస్సులు ఇబ్బందుల్లో ప్రయాణికులు



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) ఆర్టీసీ జేఏసీ తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయడానికి కోరుట్ల డిపో ఉద్యోగులందరూ కలిసి జేఏసీ గా ఏర్పడి సమ్మెలో పాల్గొన్నారు ఇందులో భాగంగా ప్రధానంగా ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం యూనియన్ల పునరుద్ధరణ పెండింగ్ పిఆర్సీలు అలాగే 32 డిమాండ్ల పైన ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆర్టీసీ గురించి పెట్టిన అంశాలను నెరవేర్చమని ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ఇట్టి సమ్మె నోటీస్ కు జేఏసీ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలవడం జరిగింది అట్టి చర్చలు విఫలం కావడంతో సమ్మె చేయడం జరుగుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆర్టీసీ జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి ప్రభుత్వం ముందుంచిన డిమాండ్లను పరిష్కరించవలసిందిగా కోరుట్ల డిపో ఆర్టీసీ జేఏసీ పక్షాన కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డిపో ఉద్యోగులు అందరు కలిసి ఆర్టీసీ జేఏసీగా ఏర్పడి సమ్మె లో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఫ్లోర్‌గా రుద్ర సుజాత

- పార్టీ విప్ గా కలాల రాధ సాయిచంద్
- డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఇందూరి తిరుమల వాసు
- సెక్రటరీగా గుగులావత్ శ్రీకాంత్



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా రుద్ర సుజాత పార్టీ విప్ గా కలాల రాధ సాయచంద్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఇందూరి తిరుమల వాసు సెక్రటరీ గా గూగులావత్ శ్రీకాంత్ ను నియామించినట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు తెలిపారు ఇట్టి నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్ష్యలు రాంచంద్ర రావు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు జిల్లా అధ్యక్ష్యలు డాక్టర్ యాదగిరి బాబు ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షులు కస్తూరి లక్ష్మి నారాయణ లకు కృతజ్ఞతలు తెలియజేశారు నూతనంగా నీయమించిన వారికి డాక్టర్ వై అనూప్ రావు శాలువాతో సన్మానించారు.

# మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నేతలు



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దిష్టి బొమ్మ దహనం చేశారు భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ని తీవ్రవాది అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏఐసీసీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దిష్టి బొమ్మ దహనం చేసిన భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే వయసు ఎక్కువ కావడంతో మతి భ్రమించి నోటికి ఏదీ వస్తే అది మాట్లాడం సరికాదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ముఖ్య నాయకులు ఖర్గే నీ ఒక మంచి హాస్పిటల్ లో చూయించి ఏఐసీసీ పదవి నుండి తొలగించి ఇకనైనా భారతీయ జనతా పార్టీ గురించి కానీ నాయకులు గురించి గాని నోటికొచ్చింది మాట్లాడితే కాంగ్రెస్ నాయకుల ఇళ్ళ ముందు వాళ్ళ దిష్టి బొమ్మలను ఇలాగే దహనం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ కౌన్సిలర్ లు కలాల రాధ సాయిచంద్ సోరుపాక రమాదేవి రమేష్ గుగ్లావత్ శ్రీకాంత్ తిరుమాల వాసు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్ గిన్నెల శ్రీకాంత్ మాడవేణి నరేష్ పోతుగంటి శ్రీనివాస్ నేమురి విజేయ్ సాడిగే మహేష్ రాదారపు సత్యనారాయణ మ్యాకల గణేష్ ఇర్నాల స్వామి మామిడి మలేష్ బాల్క ప్రేమ్ కుమార్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నాయకులు తుక్కారం గౌడ్ బీజేపీ మండల అధ్యక్షులు పంచరి విజేయ్ బీజేవైఎం మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి రాజ ఉంద్ర విజేయ్ బోలిశెట్టి రాజేందర్ మండల కార్యవర్గ సభ్యులు పట్టణ బీజేపీ బీజేవైఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



మనూర్ మండల్ 22/4/2026 (వుదయం): మానూర్ మండల పరిధిలోని పుల్కుర్తి గ్రామం పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మానూర్ మండల పరిధిలోని,పుల్కుర్తి గ్రామంలో,ర్యాకల ప్రేమలమ్మ w/o,మాణికయ్య నూతనంగా,నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు,గృహ ప్రవేశ వేడుకల్లో,ఆయన,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా,ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్,చేసి ఇంటిని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. అర్హులైన ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రేమలమ్మ-మాణికయ్య దంపతుల నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే. పేదల సంక్షేమమే ధ్యేయంగా నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి.గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్న,ఎమ్మెల్యే అనంతరం ఇంటి యజమాని ప్రేమలమ్మ మాట్లాడుతూ గతం లో మా పెళ్లయిన కొత్తలో కూడా మాకు ఇల్లు ఉండేది లేదని అప్పట్లో మీ నాన్నగారైన స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే మళ్ళీ మాకు ఇల్లు వచ్చింది ఇప్పుడు,మళ్లీ మీరు వచ్చాకే మాకు ఇందిరమ్మ ఇళ్లు వచ్చిందని ప్రేమలమ్మ ఆనందంతో ఎమ్మెల్యే గారితో చెప్పారు.

ఈ కార్యక్రమంలో దిగంబర్ రెడ్డి,సిద్ధా రెడ్డి,నర్సింలు,దత్తు నర్పంచ్లు, పోతుల సంగారెడ్డి,నర్సింలు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరిన అంబలి వితరణ కార్యక్రమం

**- మాజీ సర్పంచ్ భద్రయ్య**



దౌల్తాబాద్, ఏప్రిల్ 22 (వుదయం): వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మాజీ సర్పంచ్ మాదంశెట్టి భద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి వితరణ కార్యక్రమం మూడో రోజుకు చేరుకుంది. శ్రీ మహాత్మా బసవేశ్వర 893జయంతి సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో ప్రారంభించిన ఈ సేవా కార్యక్రమం రోజురోజుకు విస్తరించి ప్రజల ఆదరణ పొందుతోంది. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ, సేవా భావంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తాగునీరు, ఆహారం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఎండల కారణంగా రోజువారీ కూలీలు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి చల్లని అంబలి అందించడం ద్వారా కొంత ఉపశమనం కలిగించడం తమ లక్ష్యమన్నారు. అంబలి వితరణ కేవలం ఆకలి తీర్చడమే కాకుండా, శరీరానికి చల్లదనం ఇచ్చే ఆరోగ్యకరమైన ఆహారం అందించడం కూడా ముఖ్య ఉద్దేశ్యమని ఆయన వివరించారు. గ్రామంలోని యువత, సేవాభావం కలిగిన వ్యక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అవసరమైతే సమయాన్ని పెంచి మరింత మందికి సేవలు అందించేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. దౌల్తాబాద్ ప్రాంతంలో అనేక మంది దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరించడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, తమ స్వర్గస్తులైన తల్లిదండ్రులు, బంధువుల స్మారకార్థం ఒక పూట అంబలి వితరణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. ఒక పూటకు సుమారు రూ.1000 వరకు ఖర్చవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పరస్పర సహకారం, మానవత్వం పెంపొందుతుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్నామని భద్రయ్య తెలిపారు.

# ఆగిన బస్సు చక్రాలు. అవస్థలు పడ్డ ప్రజలు



నారాయణపేట ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి): ఆర్టీసీ కార్మికుల సమ్మెతో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఎక్కడి బస్సులు అక్కడేనిలిచిపోయాయి.బస్సులన్నీ డిపోలకే పరిమితం కావడంతో బస్సులు తిరగక ప్రజలు నానా అవస్థలు పడ్డారు.సమ్మె విషయం తెలియక వివిధ పట్టణాలు,గ్రామాలకు వెళ్లేందుకు వచ్చిన ప్రయాణీకులు బస్సులు లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది.ఇదే అదనుగా ప్రైవేటు వాహనదారులు ఇష్టమొచ్చినంత రెట్లు పెట్టీ ప్రయాణికులతో దండుకున్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేశారు.నారాయణపేట ఆర్టీ సీ డిపో ప్రాంగణంలో టెంట్ వేసుకుని కార్మికులంతా సమ్మెకు దిగారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభు త్వంలో వినినం చేయాలని, కార్మిక యూనియన్లు పునరుద్ధరించాలని,కారుణ్య నియామకాలు చేపట్టాలని ఇతర న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాల ని ఆర్టీసీ జే ఏ సి నాయకులు డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించేవరకి సమ్మె విర మించే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు.

# జిల్లాలో ఓఆర్ఎస్ ప్యాకెట్ ల పంపిణీ

**- ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్స్**



గద్వాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మొహమ్మద్ అస్గర్ అలీ ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు, హెల్త్ సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి, ఏ విధంగా వాడాలి, అధిక ఉష్ణోగ్రతల వల్ల ఎలా కాపాడుకోవాలి తగిన జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించి అందరికీ అవగాహన కల్పించి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందజేసిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మెట్పల్లి పట్టణానికి చెందిన కటుకం రాజేష్ కుమార్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఇట్టి విషయాన్ని స్థానికులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 1 లక్ష 75 వేల రూపాయల విలువ గల ఎల్ఓసి ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా బాధితుడు కటుకం రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఇట్టి ఎల్ఓసి మంజూరు కు సహకరించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ కళాశాలపై నమ్మకానికి నిలువెత్తు సాక్ష్యం సిద్ధార్థ్



కల్వకుర్తి న్యూన్ 22(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా, కల్వకుర్తి ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న మహబూబ్నగర్లో సిఐడి సీఐగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్. పవిత్ర కాలేజీలు అంటేనే చిన్న చూపుగా ఉన్న ఈ రోజుల్లో బాల ఎడ్యుకేషన్ సెంటర్ బాలకృష్ణ కల్వకుర్తి సలహా పాటించి. ఓ పోలీస్ శాఖలు సీఐగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ తన కొడుకు సిద్ధార్థ ను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివించాడు. ఇంటర్మీడియట్లో 931 మార్కులు సాధించి తన సత్తా చాటాడు. జేఈఈ మెయిన్స్ ఎస్ టి కేటగిరీలో ఆల్ ఇండియా 48 43 ర్యాంకు సాధించాడు. ఐఐటి అడ్వాన్స్ ఎగ్జామ్ కు అర్హత సాధించాడు. ఈ ఘన విజయం సాధించినందుకు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందానికి సీఐ లక్ష్మణ్. సిద్ధార్థను మనస్ఫూర్తిగా అభినందించారు.

# గోవిందపూర్‌లో బడిబాట




దౌల్తాబాద్, ఏప్రిల్ 22 (వుదయం): మండల పరిధిలోని గోవిందపూర్ గ్రామంలో బడిబాట మన ఊరు, మన బడి కార్యక్రమాన్ని సర్పంచ్ ఉప్పల దాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల దాస్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల విద్యాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేలా తల్లిదండ్రులు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్. మౌనిక, ఉపాధ్యాయురాలు బి. మమత, అంగన్వాడి టీచర్ కలిసి పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు గ్రామ ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.

# స్వర్ణపాశన సర్వరోగ నివారణ

**- స్వర్ణ ప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు**
**- చిన్నపిల్లలకు స్వర్ణప్రాశన అమృతంలా పని చేస్తుంది**
**- డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్**




కోరుట్ల మార్చి 26 (వుదయం ప్రతినిధి) స్వర్ణ ప్రాశన సర్వరోగాల నివారణ ఎంతగానో ఉపయోగపడుతుందని కోరుట్ల పట్టణ టీచర్స్ క్లబ్ రోడ్డు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దగ్గర కోరుట్ల ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఇప్పుడు కోరుట్ల పట్టణమే కాకుండా జగిత్యాల పట్టణ బాలాజీ థియేటర్ ఎదురుగా దేవ ఆయుర్వేద హెల్త్ కేర్ సెంటర్ లో కూడా ఈ స్వర్ణపాసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు అలాగే హెచ్డిఎఫ్సి బ్యాంక్ ప్రక్కన కలెక్టర్ రోడ్డు భగత్ నగర్ కరీంనగర్ శ్రీ సంహిత ఆయుర్వేదం దుకాణంలో కూడా ఇట్టి స్వర్ణ ప్రాసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ ప్రాశన శిబిరాన్ని ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున నిర్వహిస్తుంటామని అట్టి స్వర్ణప్రాశన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు వినియోగిస్తున్నారు స్వర్ణ ప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్తువత పెంచుతుంది రోగ నిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుంది శరీర కణజాలాలను పునరుజీవింపజేస్తుంది తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది వెచ్చదనం జీర్ణక్రియ ఆకలి ప్రోత్సహిస్తుంది ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని తేదీ 24 04 2026 శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మీ డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన వినియోగించుకోవడం వల్ల తరచుగా వచ్చే జలుబు దగ్గుబారిన పడటం జీర్ణక్రియ అవస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణప్రాశన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున ఇట్టి సదవకాశాన్ని కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు కోరారు.

# తండాలో పోషణ పక్షం

**- సర్పంచ్ అనురాధ రమేష్, ఉపసర్పంచ్‌లు**




దౌల్తాబాద్, ఏప్రిల్ 22 (వుదయం): మండల కేంద్రమైన దౌల్తాబాద్ 12 వ వార్డు పరిధిలోని తండాలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కోసం ఉచితంగా అందిస్తున్న పోషక ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలా చేసుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. తండా ప్రాంతాల్లో ఇప్పటికీ కొంతమంది పిల్లలు విద్యకు దూరంగా ఉండటం ఆందోళనకరమని పేర్కొంటూ, వారిని బడికి పంపేలా అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. అంగన్వాడి సూపర్వైజర్ రేఖ సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి పోషకాహారం అత్యంత కీలకమని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాలు ఆరోగ్యం, పోషణ, విద్య రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పోషణ పక్షం కార్యక్రమం దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లల పోషక స్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం చేపడుతున్న ముఖ్యమైన అవగాహన కార్యక్రమమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్ష్మి చందర్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఇస్లావత్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మాటలో చలివేంద్రం ప్రారంభం




దౌల్తాబాద్ఏప్రిల్ 22 (వుదయం): మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో ప్రజల దాహాన్ని తీర్చే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అంజయ్య, ఎస్సై అరుణ్ కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా తాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, వేసవిలో ఇలాంటి చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో త్రాగునీటి ట్యాంకు తొలగింపు



వెల్దండ 22 ఏప్రిల్ (వు దయం): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు శిథిలావస్థలో ప్రమాదపరితంగా ఉన్న త్రాగు నీటి ట్యాంకు ను సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తో కలిసి బుధవారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా గత 40 సంవత్సరాల క్రితం నిర్మించిన నీటి ట్యాంకు శిథిలావస్థలోకి చేరి కూలిపోయే స్థితిలోకి వచ్చిందన్నారు.ఎమ్మెల్యే సహకారంతో పాత నీటి ట్యాంకు ను తొలగించి కొత్త ట్యాంకు నిర్మిస్తామనిన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బస్నమోని శ్రీనివాస్, ఆర్ డబ్లుఎస్ డిఇ సంధ్యారాణి, ఆర్ డబ్లుఎస్ ఏఇ లలిత, వార్డు సభ్యులు ఎస్ శేఖర్,బాదేపల్లి రమేష్ , కార్యదర్శి గిరి, మంగళగిరి శ్రీను, ఆర్ డబ్లుఅస్ సిబ్బంది రామకృష్ణ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ ప్రసాద్ గౌడ్**

వెల్దండ ఏప్రిల్ 22 పేదోడి సొంతింటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని బొల్లంపల్లి సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ అన్నారు. బుధవారం బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంకమోనికుంట గ్రామానికి చెందిన కొమ్ము రమేష్ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ,గ్రామస్తులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ లో ఆర్టీసీ కార్మికుల సమ్మెబాట

**బస్సులు బంద్ – ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు.**
**ఆర్టీసీ డిపోలో ఎక్కడికి అక్కడే నిలిచిపోయిన బస్సులు.**



నారాయణఖేడ్ ఏప్రిల్ 22(వుదయం) నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని మండలాలకు ప్రధానంగా సంగారెడ్డి, జోగిపేట్ హైదరాబాద్ రూట్ వ్యాప్తంగా టీజీఎస్ ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభుత్వంతో మంగళవారం జరిగిన చర్చలు విఫలం కావడంతో అర్ధరాత్రి నుంచే బస్సులను నిలిపివేశారు కార్మికులు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాల్సిందే అంటూ ఆర్టీసీ జేఏసీ సమ్మె సైరన్ మోగించించేయడంతో ఖేడ్ లో నిలసిన ఆర్టీసీ సేవలు బస్సులన్నీ డిపోలకే పరిమితం అయ్యాయి. సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ డిపోలో బస్సులను పూర్తిగా నిలిపివేశారు. కార్మికులు సమస్యలను ముగించి డిపోలో తెల్లవారుజామునుండే బంద్ పాటించారు. ముందస్తు చర్యగా పోలీసులు డిపోలో మోహరించారు. ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో ప్రజలు నారాయణఖేడ్ బస్టాండ్ లో ఉదయం నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కాగా, ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన 32 హామీలను నెరవేర్చాలని ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టారు. మసమస్యలు పరిష్కరించాలని నినదలో ఆర్టీసీ బస్ స్టేషన్ ముందు ఆర్టీసీ కార్మికులు నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కారం చూపేవరకు మేము ఆర్టీసీ సేవలకు వెళ్లబోమని తేల్చి చెప్పేశారు. ఇకనైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మ మసమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఉద్యోగులు కోరుతున్నారు.

# చెత్త కాదు అది కాసుల గుట్ట వ్యర్థాలతో సంపద సృష్టిద్దాం

**మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర**



ఇంట్లో పారేసే ప్రతి వ్యర్థాన్ని సంపదగా మార్చుకునే నైపుణ్యం అలవర్చుకుంటే పట్టణం శుభ్రంగా మారుతుంది, ప్రతి కుటుంబానికి అదనపు ఆదాయం కూడా సమకూరుతుంది అని నాగర్‌కర్నూల్ మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర అన్నారు. నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం "వ్యర్థాల నుండి సంపద – చెత్త కాదు అది కాసుల గుట్ట'' అనే నినాదంతో రూపొందించిన అవగాహన కరపత్రాన్ని ఆయన వైస్ చైర్మన్ బాదం రమేష్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ "వంటింటి వ్యర్థాలైన కూరగాయల తొక్కలు, పండ్ల తొక్కలు, వాడిన టీ పొడిని ఒక డబ్బాలో వేసి కొద్దిగా మట్టి కలిపితే 40 రోజుల్లో అత్యంత నాణ్యమైన సేంద్రీయ ఎరువు తయారవుతుంది. దీనిని మిద్దె తోటల్లో, కుండీ మొక్కలకు వాడుకుంటే కూరగాయల ఖర్చు సగానికి తగ్గుతుంది" అని వివరించారు. "ప్లాస్టిక్ కవర్లకు స్వస్తి పలికి పాత న్యూస్ పేపర్లతో కవర్లు తయారు చేసుకోవాలి. నూనె డబ్బాలు, ప్లాస్టిక్ బాటిళ్లను పారేయకుండా పుదీనా, కొత్తిమీర, మిరప మొక్కలు పెంచుకోవడానికి వాడాలి. ప్రపంచంలో పనికిరాని వస్తువు అంటూ ఏదీ లేదు. మన ఆలోచనను బట్టి ప్రతి వస్తువునూ పునర్వినియోగంలోకి తెచ్చుకోవచ్చు" అని ఆయన పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను తాను చిన్నప్పటి నుంచి గమనిస్తున్నానని, పట్టణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం క్లబ్ చేపట్టే ఏ కార్యక్రమానికైనా మునిసిపల్ కౌన్సిల్ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తీగల సునీంద్ర ను, వైస్ చైర్మన్ బాదం రమేష్ ను లయన్స్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయ కర్త లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ, క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కోశాధికారి పరమేశ్వర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు తెప్ప శ్రీను, వెంకట రాజ, లక్ష్మీ నరసింహా గౌడ్, పోల శ్రీనివాసులు, ప్రేమ్ కుమార్ రెడ్డి,రాంచంద్రా రెడ్డి, సభ్యులు మహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# 46 ఏళ్ల వయోపరిమితి జీవో పునరుద్ధరించాలి

నారాయణపేట ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడే నిరుద్యోగుల 46 ఏళ్ల వయోపరిమితి జీవో ను పునరుద్ధరించాలని నిరుద్యోగులు హెచ్. నర్సింహా, రాధ కిషన్, నరేష్, రాహుల్, శివ అమర్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం వారు ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో మాట్లాడుతూ ఈ 46 ఏళ్ల వరకు అవకాశం ఇస్తూ గతంలో జారీ చేసిన జీవో ఫిబ్రవరి 8 తేదిన ముగి సిందని తెలిపారు. ఒకవేళ 46 ఏళ్ల వయోపరిమితి జీవో పునరుద్దరణ చేయకపొతే రాష్ట్రంలో లక్షలాది నిరుద్యో గులకు నష్టం కల్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల నుండి సకాలంలో నోటిఫికేషన్స్ వేయక, వేసిన



నోటిఫికేషన్స్ ద్వారా వ్రాత పరీక్షలు నిర్వ హించి ఉద్యోగాలు సకాలం లో భర్తీ చేయకపోవడం వలన వేలాది నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు మానవతా దృకృతం తో ఆలోచించి నిరుద్యోగ వయసును 46 ఏళ్లగా పునరుద్ధరించాలని కోరారు.

# వాహన తనిఖీల్లో దొరికిపోయిన ఆటో కేటు గాడు

పటాన్ చెరు, ఏప్రిల్ 22 (వుదయం )పోలీసుల వాహన తనిఖీల్లో ఒక అంతరాష్ట్ర ఆటో దొంగ పట్టుబడిన ఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బుధవారం కిష్టారెడ్డిపేట చౌరస్తా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా, నెంబరు ప్లేటు లేకుండా అనుమానాస్పదంగా వచ్చిన ఒక ఆటోను ఆపి పోలీసులు తనిఖీ చేయబోతుండగా ఆటోలో ఉన్న వ్యక్తి పారిపోయేందుకు ప్రయత్నించడాంతో అక్కడున్న పోలీసులు అతన్ని వెంబడించి పట్టుకున్నారు.





ఈ విచారణలో నిందితుడు బీహార్ రాష్ట్రానికి చెందిన 22 ఏళ్ల హిమాన్షు యాదవ్‌గా గుర్తించారు. ప్రస్తుతం ఇతడు ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు . గత నెల మార్చి 21న అమీన్‌పూర్ పరిధిలోని ఒక ఇంటి వద్ద పార్క్ చేసి ఉన్న బజాజ్ సిఎన్‌జి ఆటోను తాను దొంగిలించినట్లు నిందితుడు అంగీకరించాడు. దొంగిలించిన ఆటోను తన నివాసం వద్ద రహస్యంగా దాచి ఉంచి, దానికి ఉన్న నెంబరు ప్లేటును తొలగించి విక్రయించడానికి తీసుకెళ్తుండగా పోలీసులకు చిక్కినట్లు వెల్లడైంది.నిందితుడి వద్ద నుంచి ం+ 34 ం 4937 నెంబరు గల ఎకో గ్రీన్ కలర్ ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హిమాన్షు యాదవ్ పాత నేరస్తుడని, అతనిపై గతంలోనే పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో ఐదు దొంగతనం కేసులు నమోదై ఉన్నాయని అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# సాయిరాం ఎన్క్లేవ్ ఫేజ్--1 అసోసియేషన్ ఎన్నికలు నూతన కమిటీ ఎన్నిక

అమీన్‌పూర్ ( వుదయం): సాయిరాం ఎన్క్లేవ్ ఫేజ్--1 మెంబర్స్ అసోసియేషన్ ఎన్నికలు నేడు అమీన్‌పూర్ కాలనీలో నిర్వహించబడగా, నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా/వోటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: గడియారం వంశీ,ఉపాధ్యక్షుడు:సూర్యనారాయణ దాసరి,ప్రధాన కార్యదర్శి: నరేష్ చంద్రగిరి,కోశాధికారి: మహేష్ మిర్యాల,సంయుక్త కార్యదర్శి: చింతల విజయేందర్ రెడ్డి గా నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, నివాసితుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. కాలనీవాసులు కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో కాలనీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# హిందూ సమ్మేళనానికి రావాలని ఎస్సైకి ఆహ్వానం





బెజ్జంకి,ఏప్రిల్ 22(వుదయం) సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం జరగబోయే హిందూ సమ్మేళనానికి స్థానిక ఎస్సై బోయిని సౌజన్యను సమ్మేళన కమిటీ చైర్మన్ బొల్లం శ్రీధర్ కోరారు. ఈ సమ్మేళనానికి అవసరమైన ఏర్పాట్లు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. సమ్మేళన కార్యక్రమాన్ని శాంతియుతంగా,సక్రమంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి సహాయ,సహకారాలు అందిస్తుందని ఎస్సై బోయిని సౌజన్య ఈ సందర్భంగా తెలిపారు.

# సంగారెడ్డిలో బీజేపీ ఆందోళన

సంగారెడ్డి వుదయం సంగారెడ్డి పట్టణంలో బుధవారం బీజేపీ యువజన విభాగం (బీజేవైఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖరిగే చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ ప్రధానిని తీవ్రవాదితో పోల్చడం ఖర్గే అజ్ఞానానికి నిదర్శనమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ ఆందోళనలో రాములు, నర్సింహారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆడ్లూరు గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా



కోదాడ ఏప్రిల్ 22(వుదయం)
సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ పరిధిలోని ఆడ్లూరు గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ గోపాల్ రెడ్డి గ్రామస్తులకు చట్టాలు, మహిళల భద్రత, సైబర్ మోసాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.
నేరాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని యువతకు సూచించారు. సమస్యలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలని, సైబర్ మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు.

# నందిగామ గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలిటీ డ ఎఫ్ఎండీ టీకా శిబిరం విజయవంతం





మెదక్ జిల్లా(వుదయం ప్రతినిధి) నిజాంపేట మండలం పశుసంవర్ధక మరియు పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నందిగామ గ్రామంలో ఫర్టిలిటీ మరియు ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ (ఖీవీణ) టీకా శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ ఆకుల స్వప్న రమేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు పాల్గొని రైతులకు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పశువైద్యుడు డా. మణి కుమార్ వేసవి కాలంలో 40--43 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున పౌల్ట్రీ మరియు డెయిరీ రంగాలపై తీవ్ర ప్రభావం పడుతున్నదని తెలిపారు. పశువులకు వేడి ప్రభావం (హీట్ స్ట్రోక్) తగ్గించేందుకు గన్నీ సంచులతో కప్పి వాటిపై నీరు చల్లడం ద్వారా 1--3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత తగ్గించవచ్చని సూచించారు. అదేవిధంగా, నీడలో ఉంచడం మరియు ఎల్లప్పుడూ తాగునీరు అందుబాటులో ఉంచడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే, సీజనల్ వ్యాధులైన ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ (ఖీవీణ) మరియు ప్రాణాంతక వ్యాధి అయిన రేబీస్ నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. పశువుల గర్భధారణ దశలను కూడా పరిశీలించి, ఆ సమయంలో అవసరమైన పోషకాహారం, మందులు మరియు సప్లిమెంట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ ఆకుల స్వప్న రమేష్ మాట్లాడుతూ, పశుసంవర్ధక రంగంలో రైతులు చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. పశువైద్యుడి సేవలను అభినందిస్తూ, "మానవ సేవే మాధవ సేవ" అనే సూక్తిని ఉదహరించి, మూగజీవులకు సేవ చేయడం మానవత్వానికి గొప్ప సేవ అని పేర్కొన్నారు. పశుసంవర్ధక రంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్ అంజిరెడ్డి,వార్డు సభ్యులు ఇస్తరి తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ్ లోభాగంగా అవగాహన



దౌల్తాబాద్ఏప్రిల్ 22(వుదయం): మండలంలోని గాజులపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు చిన్నారులతో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి డిజిటల్ వినియోగం ఎలా ప్రభావం చూపుతుందో వివరిస్తూ సేఫ్ డిజిటల్ హాబిట్స్ పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పిల్లల్లో పెరుగుతున్న మొబైల్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని, ఫోన్ స్క్రీన్ టైమ్‌ను తగ్గించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా నిద్రకు ముందు మొబైల్ వినియోగాన్ని తగ్గించడం వల్ల పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. అలాగే, మొబైల్‌కు ప్రత్యామ్నాయంగా బయట క్రీడా కార్యక్రమాలు, కథలు చెప్పడం, పుస్తకాలు చదవించడం, కుటుంబ సభ్యులతో సమయం గడపడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు అవుట్‌డోర్ ఆటలు ఎంతో ఉపయోగకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్, గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా వసతులు

**అదనపు కలెక్టర్ నర్సింగరావు**

అలంపూర్ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు తెలిపారు.
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో బుధవారం ఎర్రవల్లి మండలం వల్లూరు గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో మైనర్ రిపైర్స్ గురించి అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. వసతి గృహంలో డ్రైనేజీ నీటిని బయటకు పంపించే మురుగు కాలువ దెబ్బతినడంతో ఇంకుడు గుంత నిర్మించేందుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ కుంగి పోవడంతో, ప్రహరీ గోడ పాక్షికంగా కూలిపోవడంతో



మరమ్మత్తులు చేయిస్తామన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలతో పాటు గురుకుల, కస్తూర్బా విద్యాలయాల్లోనూ అవసరమైన మైనర్ రిపైర్స్ చేయించేందుకు సంబంధిత వార్డెన్స్, ఇంజనీరింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 26 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని సౌకర్యాలపై అక్కడి విద్యార్థులతో అధికారులు మాట్లాడారు. అనంతరం అదనపు కలెక్టర్, ఇతర అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ రవి ప్రకాష్, ఉప సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, ఎంపీడీవో అజహార్ మొహిద్దిన్, పంచాయతీరాజ్ ఏఈ భరత్ కుమార్ రెడ్డి, వార్డెన్ నరేష్, తదితరులున్నారు.

# రైతులకు మద్దతు ధర కల్పించి తక్షణమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

చిన్నకోడూరు వుదయం ఏప్రిల్22 గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు మరియు మార్కెట్ ధరల పతనం వల్ల పొద్దిరుగుడు మరియు మొక్కజొన్న సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించక దళారుల చేతిలో రైతులు మోసపోతున్నారు అన్ని బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు,ప్రతి మండల కేంద్రంలో నూ? మద్దతు ధర అమలు చేసి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే ఒక్క రూపాయి తక్కువ కాకుండా పంటలను కొనుగోలు చేయాలి, కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాల్లోకి నగదు జమ



చేయాలని,రైతులకు ఇలాంటి నష్టం కలగకుండా చూడాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు,క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి కొనుగోలు ప్రక్రియను చేపట్టాలి లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ?పాల్గొన్న రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మండలం పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచ్ లు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు,

# అర్ధరాత్రి నుండి ఆర్టీసీ కార్మికుల సమ్మె బాట

**జిల్లా లోని మూడు డిపోల్లో**
**డిపోలకే పరిమితమైన 237 ఆర్టీసీ బస్సులు.**





వికారాబాద్:(వుదయం జిల్లా ప్రతినిధి) ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం కావడం తో మంగళవారం అర్ధరాత్రి నుండే ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టారు. దీంతో జిల్లా పరిధిలోని వికారాబాద్, తాండూరు మరియు పరిగి మూడు డిపోలలో ఆర్టీసీ బస్సులు నిలిచి పోయాయి.డిపోల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మె ప్రభావం తో ప్రయాణికులు తమ తమ గమ్య స్థానాలకు చేరుకోవడానికి ప్రయివేట్ వాహనాలను ఆశ్రయిస్తూ ఆగమాగ మయ్యారు. కార్మికుల సమ్మెతో





వికారాబాద్ డిపోలో 67 ఆర్టీసీ బస్సులకు గాను 6 నడువగా 61డిపో కు పరిమితం అయ్యాయి. అదేవిధంగా పర్గి డిపో లో 79 ఆర్టీసీ బస్సులకు గాను 03 నడువగా 76 డిపోకు పరిమితం కాగా, తాండూరు డిపో లో 91 ఆర్టీసీ బస్సులకు గాను 1 నడువగా 90 డిపో కే పరిమితమయ్యాయి.

# టీడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరణ



**తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 2026 డైరీని**
**వరంగల్ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**

వరంగల్ డీపీఆర్వో ప్రేమలతతో కలిసి ఆ యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఇటీవల వరంగల్ డీ పీ ఆర్వో గా బాధ్యతలు చేపట్టిన ప్రేమలతను బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డైరీ ని ఆవిష్కరించారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దయాసాగర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు, పాడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ నాయకులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్ సురేందర్,
జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్లు కొమ్ము రాజు, జీ భాస్కర్ రెడ్డి, కుంటమల్ల అరవింద్, రాజు, పాల్గొన్నారు.

## వరంగల్ కూరగాయల మార్కెట్ హమాలీ యూనియన్ అధ్యక్షులుగా గట్టికొప్పల సాంబయ్య



**వరంగల్ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**

వరంగల్ కూరగాయల మార్కెట్ హమాలీ యూనియన్ అధ్యక్షులుగా గట్టికొప్పుల సాంబయ్య మేస్త్రి ని సభ్యులందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ కమిటీ సమావేశం చీకటి కుమార్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిధులుగా గౌరవ అధ్యక్షులు బోగి సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ లు పాల్గొని మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని అలాగే రాబోయే మే డే వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు నిత్యం హమాలీ పని చేస్తూ మూటలు మోస్తున్న కార్మికులకు సరైన ఫలితం రావడంలేదని ప్రభుత్వం కూడా అమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పని భద్రత ఇఎస్ఐ ,పిఎఫ్ తదితర హక్కులు కల్పించాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఠామేస్త్రిలు, యూనియన్ కమిటీ సభ్యులు చీకటి కుమారస్వామి పోగులకొండ సారయ్య చంద్రయ్య సారంగం కుమారస్వామి కొత్తపెల్లి రవీందర్ మహేష్ చుక్క రవి సారంగం, రాపోలు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ ను కలిసిన బొబ్బిలి రాజు గౌడ్

**భూపాలపల్లి ఏప్రిల్ 22 వుదయం ప్రతినిధి.**



జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాముత్తారం మండలంలో సింగారం గ్రామానికి చెందిన బొబ్బిలి రాజు గౌడ్ తెలంగాణ మావోయిస్టు మాజీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ దామోదర్ ను తన స్వయ గ్రామమైన ములుగు జిల్లా కాలువ పల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామోదర్ ను కలవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు . పేద ప్రజల గురించి ప్రజా సమస్యల గురించి చర్చించడం జరిగిందని తెలియజేశారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**తొర్రూరు ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**

ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో తక్షణమే విలీనం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన సమ్మెకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన తీర్మాణం ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. డిపోలలో యూనియన్లను పునరుద్ధరించాలని, 202125 వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలని తెలిపారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు చేస్తే ఉద్యమం తీవ్రతరం అవుతుందన్నారు. సంస్థలో యూనియన్‌లను పునరుద్ధరించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచాలని, కార్మికులకు ఆర్థికంగా వున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి సారయ్య రౌత్ రమేష్ కుమార్

**హసన్‌పర్తి ఏప్రిల్22 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రంలోని సీతంపేట గ్రామంలో గత 35 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వీపర్గా పని చేస్తూ పదవి విరమణ చేస్తున్న జనగాం సారయ్య సామాజిక స్పృహ ఉన్న వ్యక్తి అని దళిత బహుజన ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రౌత్ రమేష్ కుమార్ అన్నారు. బుధవారం రోజు ఉన్నత పాఠశాలలో సీతంపేటలో జరిగిన సారయ్య పదవి విరమణ సన్మాన సభలో ఆయన మాట్లాడారు. సన్మాన సభకు ప్రధానోపాధ్యాయులు మోడం సారంగపాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువు వక్తలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చిన్న ఉద్యోగం చేస్తూనే పేద ప్రజల పట్ల పీడితుల పట్ల జరిగే అన్యాయాల పై గలమెత్తి కళాకారునిగా పాటలు పాడుతూ ప్రజలను చైతన్యవంతం చేసిన ఏకైక వ్యక్తి సారయ్యని వక్తలు కొనియాడారు. చిన్న ఉద్యోగ పని చేస్తూనే పెద్ద సన్మానం అందుకున్న మొట్ట మొదటి వ్యక్తి సారయ్య అని, పలువురు ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సారయ్య స్నేహితులు బంధు మిత్రులు విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై సారయ్యను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు ఎం. సారంగపాణి, లక్ష్మీనారాయణ, రాజు, గోపాల్, జానమియా, కోటేశ్వరరావు, రాజయ్య, కల, తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో సీనియర్ లకు అవకాశం ఇవ్వండి

**---ఏఐసీసీ ఎస్సీ విభాగం**
**అధ్యక్షుడికి రాజభద్రయ్య వినతి**

హసన్ పర్తి ఏప్రిల్22 (వుదయం ప్రతినిధి): ఏఐసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజేంద్ర పాల్ గౌతమ్ ను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బండెల రాజభద్రయ్య ఢిల్లీ లోని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుదవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య తాను గత 34 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశానని రాజేంద్ర పాల్ గౌతమ్ కు వివరించారు.ఈ సందర్భంగా రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కొరకు మొదటి నుండి కష్టపడిన రాజభద్రయ్య కు నామినేటెడ్ పదవి ఇచ్చే విషయం అధిష్టానం దృష్టిలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బండెల రాజభద్రయ్య, నాయకులు సర్దార్ రాజశేఖర్, కొండల్ రెడ్డి, మంచాల దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ విముక్తికి మార్క్సిజం-లెనినిజం మావో ఆలోచన విధానాలే మార్గం

విప్లవ శక్తులు ఐక్యమై, వర్గ పోరాటాలు కొనసాగించాలని పిలుపు
సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య

**కొత్తగూడ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి ):**




ఈ భారత దేశ విముక్తికి మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విధానాల వెలుగులో ప్రతిఘటన పోరాటాలే సరైన మార్గమని సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య అన్నారు.కా!లెనిన్ 156వ జయంతి, సిపిఐ ఎంఎల్ పార్టీ 57 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని పాలడుగు కృష్ణ స్మారక భవనం నుండి కొత్తగూడ సెంటర్ లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య డప్పు దళం కళాకారులు ప్రదర్శన నిర్వహించి అనంతరం పార్టీ ఆఫీసు ముందు గద్దె పై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు బుర్కా వెంకటయ్య పార్టీ జెండా ను ఆవిష్కరణ చేశారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇడంపాక శ్రీశైలం అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ యొక్క సభకు ముఖ్య అతిధిగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య హాజరై మాట్లాడుతూ ఈ భారత దేశ విముక్తి కోసం, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ,దోపిడీ, పిడన, అణిచివేత, కుల మత బేదంలేని సమసమాజ నిర్మాణం కోసం, మార్క్సిజంలెనినిజం మావో ఆలోచన విధానమే మార్గమని, కులాలు, మతాలు ఉన్నంత వరకు,
వర్గాలు ఉన్నంతవరకు వర్గ పోరాటాలు ఉంటాయని ఆయన అన్నారు.1969 లో సిపిఎం రివిజనిస్టు పందాను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్లోని డార్జిలింగ్ జిల్లాలో నక్సల్ భారీ ప్రాంతంలో ప్రారంభమైన పోరాటం సిపిఐ ఎంఎల్ ఆవిర్భవించటాని ముఖ్య భూమిక పోషించిందని ఆ పోరాటం వెలుగులో అనేక పోరాటాలు నిర్వహించి గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసి గిరిజన పేద ప్రజలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టిందని ఈ క్రమంలో వేలది మంది వీరులు అమరత్వం పొందారని ఆయన అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రతిఘటన పోరాటపంద ఎత్తుకొని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రజా యుద్ధ పంథా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పోరాడుతుందని వారన్నారు. తెలంగాణ తొలిమలి దశ పోరాటం లో న్యూడెమోక్రసీ పార్టీ ఎనలేని పాత్ర పోసించిందని, న్యూడెమోక్రసీ పార్టీ ప్రజల సహకారం తో అనేక ఉద్యమాలు చేసిందని, పేద వాళ్లకు, కుడు, గూడు, గుడ్డ కావాలని ప్రజా పోరాటాలు నిర్వహించిందని, అనేక విజయాలు సాధించిందని, నేడు కేంద్రం లో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కాషాయకరణ పేరుతో కుల మత భావజాలాన్ని రెచ్చగొడుతుందని పచ్చగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టి ప్రశ్నించే గొంతుకలను ,ఆదివాసులపై దాడులను కొనసాగిస్తుందని వారు అన్నారు. మరో పక్క భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ మనుధర్మ శాస్త్రాన్ని తెరమీదకి తీసుకొస్తున్నది వారన్నారు.నేడు కాంగ్రెస్ పార్టీ 6 గారంటీ లని అమలు చేయడం లో విఫలం అయిందని,దోపిడీదారులు దోచుకున్న దోపిడీ సంపాదన పేద ప్రజలకు పంచడం కోసం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పోరాడుతుందని పీడిత వ్యవస్థను నిర్మూలించడమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. ఇందుకు విప్లవశక్తులు ఐక్యమై పోరాడాల్సిన అవసరం ఉంది ఈ దేశ విముక్తి జరగాలంటే మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానమే సరైన మార్గమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సూర్యం, జిల్లా నాయకులు పుల్లన్న, బూర్కా వెంకటయ్య, శివారపు శ్రీధర్, గజ్జి లింగన్న, బూర్కా బుచ్చి రాములు, కొటెం అచ్చన్న, తాళ్ల పెళ్లి ప్రభాకర్, గట్టి సురేందర్, పసునూరి రాజమల్లు, గుగ్గిళ్ళ వెంకన్న, చల్ల మహేందర్, జాష్ము, రామ్ చందర్, పూర్ణ చందర్, భూక్య శంకర్, నిర్మల, లలిత, రమ, లక్ష్మి, వినోద, జగ్గారావు, సారయ్య, ఈసం శంకర్, గుర్రం అజయ్, బోనగిరి మధు, ఇర్ప రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరణంలోనూ వీడని అక్క చెల్లెల్ల బంధం




**రోడ్డు ప్రమాదంలో మరణించిన కన్న కూతుళ్లకు గుడి కట్టిన తల్లిదండ్రులు**
**కొత్తగూడ,ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**

తల్లిదండ్రులకు తమ పిల్లలే లోకం. వారు కళ్లముందే తిరుగుతూ ఉంటే ఆ ఆనందమే వేరు. కానీ విధి ఆడిన వింత నాటకంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ఆడపిల్లలు రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఆ జ్ఞాపకాలను పదిల పరుచుకోవడానికి ఆ తల్లిదండ్రులు ఏకంగా వారికి ఒక గుడినే నిర్మించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం దుర్గారం గ్రామంలో వెలుగుచూసిన ఈ ఘటన స్థానికులను కన్నీరు పెట్టిస్తోంది.దుర్గారం గ్రామానికి చెందిన జంగా మౌనిక (21), నవ్య (19) అనే ఇద్దరు సోదరీమణులు గత ఏడాది ఏప్రిల్ మాసంలో జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన సంతోషంలో ఉండగానే, పెగడపల్లి గ్రామ సమీపంలో జరిగిన ప్రమాదం వారిని తిరిగిరాని లోకాలకు తీసుకెళ్లిపోయింది. ఒకే ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఒకేసారి మరణించడంతో ఆ కుటుంబం కుప్పకూలిపోయింది.
గుడి కట్టి.. విగ్రహాలు ప్రతిష్టించి..
కూతుళ్లపై ఉన్న మమకారాన్ని చంపుకోలేకపోయిన ఆ తల్లిదండ్రులు, వారు ఎప్పటికీ తమతోనే ఉండాలని భావించారు. తమ పొలంలోనే కుమార్తెల జ్ఞాపకార్థం ఒక చిన్న ఆలయాన్ని నిర్మించారు. ఆ ఆలయంలో మౌనిక, నవ్యల విగ్రహాలను ప్రతిష్టించారు. తల్లిదండ్రుల ప్రేమకు నిలువుటద్దంలా నిలిచిన ఈ ఆలయాన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు సైతం తరలి వస్తున్నారు.పిల్లల పట్ల తల్లిదండ్రులకు ఉండే అంతులేని అనురాగానికి ఈ 'ప్రేమ ఆలయం' ఒక సాక్ష్యంగా నిలుస్తోంది. రోడ్డు ప్రమాదాలు ఎన్ని కుటుంబాల్లో చీకటి నింపుతున్నాయో చెప్పడానికి ఈ గాథ ఒక నిదర్శనం.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ఘనంగా ప్రగతి పత్రాల పంపిణీ**
**నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకల లలిత**
**నల్లబెల్లి, ఏప్రిల్ 22(వుదయం):**



విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ అలవరచుకుని, శ్రద్ధాసక్తులతో చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎరుకల లలిత పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని నాగరాజుపల్లి గ్రామ పరిధిలో గల పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో 20252026 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు ప్రగతి పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి, సహోపాధ్యాయులు కునమల్ల రాజన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ప్రస్తుత కాలంలో విద్యార్థులు సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని సూచించారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా ఆటపాటలు, చిత్రలేఖనం వంటి సృజనాత్మక కళలపై దృష్టి సారించాలని కోరారు. క్రమశిక్షణతో కూడిన విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, ఎంవీ పల్లి మాజీ సర్పంచ్, పాఠశాల శ్రేయోభిలాషి ఆసం చంద్రమౌళి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మేడే కార్మిక దినోత్సవం విజయవంతం చేయాలి

**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి**
**తొర్రూరు ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**



తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలోని ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు ఓమా బిక్షపతి, ఏఐటీయూసీ మండల నాయకులు బంధు మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోట్లను రద్దు చేసే వరకు పోరాటం నిర్వహిస్తామని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని వారు వాపోయారు కాంట్రాక్టర్లు కార్మికుల పైన పెత్తనం చేస్తు ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు అంతర్జాతీయ కార్మిక మేడే దినోత్సవం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఘనంగా నిర్వహించాలనరు అదే విధంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కి గాంధీ పేరు తొలగించి రాంజీ పేరు పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు అలాగే భవన నిర్మాణ కార్మికులకు 60 ఏళ్లు పై వారి ఉన్నటువంటి వారికి ప్రభుత్వం పెన్షన్ కింద 10,000 రూపాయలను ప్రభుత్వం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, సూరబోయిన వీరన్న, బొల్లు శ్రీను, దాసరి కృష్ణమూర్తి, మంగళ పెల్లి యాకయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమీక్షా

**సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చల్లా.**
**త్వరలోనే బిఆర్ఎస్ పట్టణ నూతన కమిటీ ఏర్పాటు.**
**పార్టీ బలోపేతానికి కార్యాచరణ సిద్ధం.**
**కెసిఆర్ ను మళ్ళీ సీఎం గా చూడడమే లక్ష్యం.**



పరకాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి: పరకాల పట్టణంలోని లలిత మినీ కన్వెన్షన్ హాల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా పార్టీ పరిస్థితులు, కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే వార్డుల వారీగా నూతన కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు పరకాల పట్టణ కమిటీని కూడా ఎన్నుకోవడం జరుగుతుందని వెల్లడించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.."పార్టీ బలం కార్యకర్తలే. మీరు ప్రతి ఒక్కరూ ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలి. మన పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉంది, దాన్ని మరింత పెంచే బాధ్యత మన అందరిదీ. వార్డుల స్థాయిలో బలమైన నిర్మాణం ఉంటేనే పట్టణ స్థాయిలో విజయం సాధించగలం. అందుకే త్వరలోనే వార్డుల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్తకు బాధ్యతలు అప్పగిస్తాం. జగిత్యాలలో నిర్వహించిన కేసీఆర్ గారి సభతో పార్టీకి మరింతబలంచేకూరిందన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయారని తెలుసుకున్నారని మళ్ళీ కేసీఆర్ని సీఎం గా చూడాలని నిర్ణయించుకొన్నారు.రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుదాం" అని పిలుపునిచ్చారు.

# 15వేల బస్తాలు మాత్రమే రైతులకు చేరాయి

**ట్రాన్స్ పోర్టు కొరతతో కాంటాలైన బస్తాలు మార్కెట్ యార్డ్ లో నిలువ.**
**నేటి వరకు నాలుగు వేల బస్తాలు మాత్రమే దిగుమతి.**
**ప్రస్తుతం మార్కెట్లో కాంటాలైన సుమారు 5వేల బస్తాలకుపైగా లారీల కోసం ఎదురుచూపులు.**
**మొక్కజొన్న పండించిన రైతుల ఆవేదన.**
**ఖానాపురం, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**



మండల వ్యాప్తంగా రైతులు పండించిన మొక్కజొన్నలు సుమారుగా లక్ష బస్తాలకు పైగానే సబ్ మార్కెట్ యాడ్ ఆవరణలో గాని రైతుల వద్ద గాని నిలువ ఉండగా సబ్ మార్కెట్ యార్డుకు ప్రభుత్వం నుండి 15వేల బస్తాలు మాత్రమే రాగా రైతులకు ఏ మూలకు సరిపోలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మొక్క జొన్నలు పండించిన పలువురు రైతులు మాట్లాడుతూ మార్కెట్ ప్రారంభమై రోజులు గడుస్తున్న కాంటాలై సుమారుగా 5వేల బస్తాల వరకు సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉండగా లారీలు రాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తూ, గన్ని బ్యాగులు లేక ఒకపక్క లారీలు రాక ఒకపక్క రైతులు ఆందోళన చేస్తున్నారు. తక్షణమే డిసిఓగాని, మార్క్ ఫెడ్ డిఎంగాని స్పందించి సబ్ మార్కెట్ యార్డ్ కు గన్ని బ్యాగులను పంపించాలని అలాగే లారీల కొరత లేకుండా కాంటాలైన మొక్కజొన్నలు వెంటనే లారీలలో ఎగుమతులు అయ్యేవిధంగా చేయాలని అధికారులను రైతులు కోరుతూ, సాయంత్రం వేచిన గాలి దుమారానికి రైతుల గుండెలు పగిలే విధంగా అయినట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులు సకాలంలో స్పందించి గన్ని బ్యాగులను ట్రాన్స్‌పోర్ట్ కొరత లేకుండా చూడాలని అధికారులను రైతులు కోరుతున్నారు. ఇట్టి విషయమై సొసైటీ సీఈవో ఆంజనేయులును వివరణ కోరగా వాస్తవానికి నేటి వరకు 15,వేల గన్ని బ్యాగులు ప్రభుత్వం నుంచి రాగా రైతులకు అందజేశామని తెలుపుతూ, నేటి వరకు సుమారుగా 4వేల పైచిలుకు బస్తాలు దిగుమతి చేసినట్లు తెలుపుతూ, ప్రభుత్వం నుండి గన్ని బ్యాగులు రాగానే రైతులకు అందజేస్తామని తెలుపుతూ, ట్రాన్స్ పోర్టు కొరత అధికంగా ఉందని సీఈవో తెలిపారు.

# ఘనంగా కొండూరు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు




**రాయపర్తి ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**

కొండూరు పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొనిప్రధానోపాధ్యాయురాలు కొనతం పద్మలత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న, ఉప సర్పంచ్ బుషీరా బేగం హాజరై. ఈ సందర్భంగా పాఠశాలలో ఈ విద్యాసంవత్సరంలో సాధించిన ఫలితాలు, పాఠశాల,విద్యార్థుల విద్యా ప్రగతిపై,పీఎం శ్రీ కార్యక్రమాలపైప్రధానోపాధ్యాయులు సవివరమైన నివేదికను సమర్పించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు విజయవంతంగా
రాసినందుకు అభినందన సభ కూడా ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు గురించి మార్గనిర్దేశం చేస్తూ, కృషి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.ఉపాధ్యాయులు భవిష్యత్తుకు సంబంధించిన పలు సూచనలు విద్యార్థులకు అందించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను గ్రామస్తులను అలరించాయి. ఈ కార్యక్రమం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రామ్ రెడ్డి , స్టాఫ్ సెక్రటరీ వివిఆర్ ఆచార్య ఉపాధ్యాయులు సత్యనారాయణ రఘు శ్యాంసుందర్ శ్రీదేవి నాగరాజు అనిత రాణి భోజ్యా నాయక్ స్వామి శివకృష్ణ ఉషారాణి రాజు రమ వీరస్వామి స్వరూప, తల్లిదండ్రుల తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి




**–ప్రజా రక్షణే పోలీసుల బాధ్యత**
**–జిల్లా ఎస్పీ శబరీష్**
**–అరైవ్ అలైవ్ లో భాగంగా మడిపల్లిలో అవగాహన కార్యక్రమం –200 హెల్మెట్ల పంపిణీ**
**తొర్రూరు ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**

హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ శబరీష్ సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా హెల్మెట్లు ధరించాలని కోరుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. దానిలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రముఖులు రామ సహాయం కిషోర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగంల ప్రోద్బలంతో సమకూర్చిన 200 హెల్మెట్లను పంపిణీ చేయడంతో పాటు గ్రామ నలుమూలల ఏర్పాటు చేసిన 15 సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు.
డీఎస్పీ కృష్ణ కిషోర్, సిఐ గణేష్, ఎస్సై ఉపేందర్ లతో కలిసి ఎస్పీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...
హెల్మెట్ అనేది చట్టం కోసం కాదని, మన కుటుంబం కోసం ధరించాల్సిన రక్షణ కవచమని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు అరైవ్ -అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా అధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ద్విచక్ర వాహనదారులకు రక్షణ కవచం హెల్మెట్ అన్నారు. రోడ్ల పైన మనం జాగ్రత్తగా వెళ్తున్నా ఒక్కోసారి ఎదుటి వారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయని, ఇటువంటి పరిస్థితుల్లో హెల్మెట్ ఉన్నట్లయితే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చన్నారు.
వేగం కాదు, క్షేమమే ముఖ్యమని, హెల్మెట్ తోనే భద్రత అని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, కెమెరాలతో దొంగతనాలు, దోపిడీ, ఇతర నేరాలను చేదించవచ్చని తెలిపారు.పోలీస్ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమానికి స్థానికులు చేయూతనందించడం గర్వకారణం అన్నారు.హెల్మెట్ లు,సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు రామ సహాయం కిషోర్ రెడ్డి, సర్పంచ్ రామలింగం,కేతిరెడ్డి పాపిరెడ్డి,అనిల్ రెడ్డి, నలమాస సంపత్, మన్మోహన్ రెడ్డి, పుల్లయ్య లతో పాటు పలువురిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుషా ఉపేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.